వాయిస్ ఆఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 8
ఆదివారం, డిసెంబరు 7, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## సామాన్యులకు న్యాయం కల్పించడం కోసమే సుప్రీం కోర్టు

### సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్

**న్యూఢిల్లీ డిసెంబర్ 6:** సామాన్యులకు న్యాయం కల్పించడం కోసమే సుప్రీం కోర్టు అన్న బలమైన సందేశాన్ని పంపాలనుకుంటున్నామని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్య కాంత్ శనివారం స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్దిష్ట సమయంలో త్వరగా పరిష్కరించడమే తన ప్రాధాన్యంగా ఆయన వెల్లడించారు. హిందుస్థాన్ టైమ్స్ నాయకత్వ సదస్సులో సామాన్యులకు న్యాయం అందుబాటులోకి రావలసిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. న్యాయపరమైన ఖర్చులు ఎలా

- మిగతా 2వ పేజీలో



## సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందే

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు



**హైదరాబాద్, డిసెంబర్ 6, (వాయిస్ టుడే):** ఈ దేశంలో ప్రపంచంలోనే అత్యంత కుబేరులు ఉన్నారని.. అలాగే అత్యంత పేదరికం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. 'ప్రపంచమే కుగ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల కన్నా ఈ రౌండ్ టేబుల్ మీటింగ్‌లో అర్థవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఈరోజు రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతి. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే

- మిగతా 2వ పేజీలో

## ఇండిగో విమానాలు రద్దు రంగంలోకి దిగిన విమానయానశాఖ

### దిద్దుబాటు చర్యలు షురూ.. 4 రోజుల్లో 1700 విమానాలు రద్దు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 6:** భారతదేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, ప్రతి నెలా కోటి మందికి పైగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తుంది. అయితే, గత 10-12 రోజులుగా ఇది తన అత్యంత దారుణమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. డిసెంబర్ ప్రారంభంలో, ప్రతిరోజూ 400-600 విమానాలు ఒక్కసారిగా రద్దయ్యాయి. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ , ఇండోర్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో గందరగోళం నెలకొంది. ప్రజలు గంటల తరబడి క్యూలలో నిలబడ్డారు, టికెట్ ధరలు రెట్టింపు లేదా మూడు రెట్లు పెరిగాయి. సోషల్ మీడియాలో ఆగ్రహం వ్యక్తమైంది. ఇండిగోకు అసలు ఏమైంది? అని అందరి మదిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇండిగో విషయంలో ప్రభుత్వం తీసుకున్న 7 ప్రధాన చర్యలు తీసుకుంది. డిసెంబర్ 4, 2025న, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఒక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో MoCA, DGCA, AAI, ఇండిగో సీనియర్ మేనేజ్‌మెంట్ పాల్గొన్నారు. ప్రయాణీకుల సౌకర్యాలపై పూర్తి శ్రద్ధ వహించాలని, పరిస్థితిని వెంటనే సాధారణ స్థితికి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.ఇండిగో కార్యాచరణ సమస్యలను

2లో




# త్వరలో తెలంగాణను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే సమగ్ర మోడల్

### సీఎం రేవంత్ రెడ్డి

**దేవరకొండలో రూ.80 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర అభివృద్ధి మోడల్ ఆవిష్కరణ**

**దేవరకొండ, డిసెంబర్ 6, (వాయిస్ టుడే):** 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు' కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపాలిటీలో శనివారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. భారీగా హాజరైన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణను త్వరలోనే దేశంలో నంబర్%-వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రత్యేక అభివృద్ధి మోడల్‌ను ప్రభుత్వం అమలు చేయనున్నట్లు ప్రకటించారు.

"ప్రతి రంగంలో తెలంగాణ ముందంజలో ఉంది" %-% సీఎం రాష్ట్రం ఇప్పటికే వరి ఉత్పత్తి, శాంతిభద్రతలు, మాదకద్రవ్యాల నియంత్రణ,

విద్య%-%వైద్య రంగాల్లో అగ్రస్థానంలో ఉందని, ఈ రంగాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు సమగ్ర వ్యూహరచన జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ పరిపాలనను పూర్తిగా పారదర్శకంగా, ప్రజా కేంద్రంగా మార్చడమే లక్ష్యమన్నారవారు.

#### గ్లోబల్ వేదికపై తెలంగాణ మోడల్

త్వరలో జరగనున్న లి"తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"లిలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, భవిష్యత్ ప్రణాళికలను అంతర్జాతీయ సమాజం ముందుంచనున్నట్లు సీఎం వెల్లడించారు. వంద దేశాల ప్రతినిధులు పాల్గొననున్న ఈ సమ్మిట్‌లో తెలంగాణ అభివృద్ధి మోడల్ ప్రపంచానికి పరిచయం కానుంది.

#### సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పేదవారి ఆకలి తీర్చడమే అసలు సంక్షేమ మోడల్ అని వ్యాఖ్యానించిన సీఎం, తెలంగాణలో అందిస్తున్న సన్నబియ్యం దేశంలో ఆదర్శంగా నిలుస్తోందని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు, అదనంగా గిరిజన-ఆదివాసీ ప్రాంతాలకు 25,000 ఇండ్లు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు. "పేదల ఆత్మగౌరవం కాపాడడమే మా పాలన సారం" అని సీఎం తెలిపారు.

#### దేవరకొండకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ

దేవరకొండ పరిసరాలకు పలు అభివృద్ధి ప్రాజెక్టులను సీఎం ప్రకటించారు: మద్దిమడుగులో సేవాలాల్ మహా విగ్రహం పుణ్యక్షేత్రంగా అభివృద్ధి. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి చదువుకున్న పాఠశాల అభివృద్ధికి 6 కోట్లు

దేవరకొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ

దేవరకొండకు నర్సింగ్ కాలేజీ మంజూరు

పదేళ్లుగా నిలిచిపోయిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తి చేస్తామని హామీ

#### జిల్లా అభివృద్ధిపై సమగ్ర సమీక్ష

జిల్లాలోని మౌలిక సదుపాయాలు, సాగు నీటి ప్రాజెక్టులు, విద్య-వైద్య రంగాల పురోగతిపై సంబంధిత శాఖా మంత్రులు నెలాఖరులోపు విస్తృత సమీక్ష నిర్వహించనున్నట్లు సీఎం ప్రకటించారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తుంది" అని వ్యాఖ్యానించారు.


#### రూ. 80 కోట్లకు పైగా శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు

దేవరకొండ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు 13 కోట్లు

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు 2.5 కోట్లు

కొత్త సీసీ డ్రైన్లు %50 కోట్లు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ట్రాక్ అభివృద్ధి 2 కోట్లు

బీఎన్ఆర్ పార్క్ అభివృద్ధి 2 కోట్లు, మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ చెక్కులు 11.33 కోట్లు.




## గ్రామాల్లో పొలిటికల్ హీట్

**హైదరాబాద్, డిసెంబర్ 6, (వాయిస్ టుడే):** సర్పంచ్ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. రాజకీయ పార్టీలు అన్ని పంచాయతీల్లో తమ గెలుపు గుర్రాలను బరిలోకి దించాయి. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద యథావిధిగా ఉంది. వీరే కాకుండా ఇండిపెండెంట్లుగా మరికొందరు పోటీలో నిలబడ్డారు. వీరితో నామినేషన్లను ఎలా ఉపసంహరింపజేయాలన్న దానిపై ముఖ్య అభ్యర్థులు తలలు పట్టుకుంటున్నారు.రెబల్స్కు, స్వతంత్ర అభ్యర్థులకు తాయిలాల ఆశ చూపేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అభ్యర్థులకు పెద్ద టాస్కా మారింది. ఓటర్లు దేనికి లొంగుతారో, వారిని ఎలా ప్రలోభాలకు గురిచేయా లన్న ఆలోచనలో మునిగిపోయారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి.వీటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు మహాశయులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే ధ్యేయంగా ర్యాలీలు తీస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటాలనుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల సింబల్స్ ఉండనప్పటికీ... రాజకీయ వేడి మాత్రం ఖాయంగా ఉంది.

## కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదు

### సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 6, (వాయిస్ టుడే):** సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు.విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్ధాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని నిలదీశారు.అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా,



2లో

## రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేది బిజెపి ఉల్లంఘించేది కాంగ్రెస్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



**హైదరాబాద్, డిసెంబర్ 6, (వాయిస్ టుడే):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, ఆ మహనీయుడి చిత్రపటానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. గౌతం రావు , వేముల అశోక్ , ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కాంతి కిరణ్ , ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు చింతా సాంబమూర్తి తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మార్లడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేది బిజెపి %-% ఉల్లంఘించేది కాంగ్రెస్ అని విమర్శించారు.బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగం భారత ప్రజలందరికీ సమానత్వం, న్యాయం, మౌలిక హక్కులు

- మిగతా 2వ పేజీలో

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

- పకడ్బందీ ప్రణాళికను అమలు చేయాలి
- గిరిజన ఉత్పత్తుల పెంపు, మార్కెటింగ్ అవసరం
- ఎకో టూరిజం మీద అవగాహన కల్పిస్తే ఆదాయ వృద్ధి
- యువతలో నిరుద్యోగం లేకుండా చేయాలి
- సినిమాలు, సీరియళ్ల షూటింగ్ జరిగేలా ప్రోత్సహించండి
- ఉపాధి హామీ పథకం ఉద్యాన పంటలకు అనుసంధానం ద్వారా మంచి ఫలితాలు

**అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్**

2లో



# సామాన్యులకు న్యాయం కల్పించడం కోసమే సుప్రీం కోర్టు

(మొదటి పేజీ తరువాయి)

తగ్గించాలి? వ్యాజ్యాల పరిష్కారానికి సహేతుకమైన కాలపరిమితిని ఎలా నిర్ణయించాలి? అన్నవే తన ప్రాధాన్యంగా పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రత గురించి అడగ్గా, రాజ్యాంగంలో అధికార విభజన ఎలా జరిగిందో ప్రస్తావించారు. ప్రభుత్వశాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల పాత్రలను రాజ్యాంగం చక్కగా నిర్వచించిందని వివరించారు. ఒకదానిపై మరొకటి అతిక్రమించే అతివ్యాప్తి లేదన్నారు. కొన్ని వ్యాజ్యాల ప్రాధాన్యతతో సహా రానున్న రోజుల్లో సుప్రీం కోర్టులో కొన్ని సంస్కరణలు రావలసి ఉందన్నారు. డిజిటల్ అరెస్ట్, సైబర్ క్రైమ్స్ వంటి కేసులను ఉదహరిస్తూ న్యాయవ్యవస్థ కొత్త సవాళ్లను ఎదుర్కొంటోందని , అందువల్ల న్యాయవ్యవస్థ అప్‌డేట్ కావలసి ఉందన్నారు. నాణ్యమైన న్యాయసహాయం అందించడానికి దేశ వ్యాప్తంగా భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహించవలసి ఉందని, ఈమేరకు ఎవరికైతే సహాయం అవసరమో వారికి న్యాయం అందించడానికి సమర్థులైన న్యాయవాదులు నిమగ్నమై ఉన్నారని పేర్కొన్నారు.






## ఇండిగో విమానాలు రద్దు రంగంలోకి దిగిన విమానయానశాఖ

(మొదటి పేజీ తరువాయి)

అర్థం చేసుకున్న DGCA, ఫిబ్రవరి 10, 2026 వరకు కొన్ని ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలలో సడలింపునిచ్చే ఒక మినహాయింపు కల్పించారు. DGCA ప్రతి 15 రోజులకు ఈ మినహాయింపును సమీక్షిస్తుంది. ఇండిగో నుంచి నిరంతరం పురోగతి నివేదికలను తీసుకుంటుంది, ముఖ్యంగా సిబ్బంది కొరత, నియామకాలపై దృష్టి సారిస్తుంది. అన్ని పైలట్ సంఘాలను వింటర్ వెకేషన్, వివాహ సీజన్లలో అధిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఇండిగోకు పూర్తి సహకారం అందించాలని కోరింది. ఇండిగోకు మరింత ఉపశమనం కలిగిస్తూ, ప్రస్తుతం శిక్షణ లేదా ఇతర పనులలో ఉన్న పైలట్‌లను కూడా ఫ్లయింగ్ డ్యూటీకి పంపడానికి అనుమతించింది. ప్రస్తుతం 12 FOI లను (DGCA అధికారులు, వీరు ఇండిగో నుంచి డెప్యూటేషన్ మీద ఉన్నారు) కూడా ఒక వారానికి విమానాలు నడపడానికి అనుమతించారు.ఇండిగో 12 లైసెన్స్ పొందిన FOIలను, సీనియారిటీ తక్కువగా ఉన్న వారిని, DGCA ఫ్లయింగ్ డ్యూటీ నుంచి మినహాయించింది. తద్వారా వారు DGCA తనిఖీలు, పరిశోధనలకు సహాయపడగలరు.ఇండిగో కంట్రోల్ సెంటర్‌లో కూడా తన బృందాన్ని ఏర్పాటు చేసింది, ఇది విమానాలను నిజ సమయంలో పర్యవేక్షిస్తుంది, ముఖ్యంగా ఆలస్యం, రద్దు, ప్రయాణీకుల సౌకర్యాలపై దృష్టి సారిస్తుంది. ఇండిగోలో ఇంత పెద్ద ఆపరేషనల్ లోపం ఎందుకు జరిగిందో తెలుసుకోవడానికి నలుగురు సభ్యుల విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ఎవరి బాధ్యత ఏమిటో, మరింత మెరుగుదల చర్యలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో కూడా నిర్ణయిస్తుంది.

### ప్రభుత్వం కొత్త నిబంధనలతో గందరగోళం

కేంద్ర ప్రభుత్వం కొత్త పైలట్ డ్యూటీ నిబంధనలుఅమలులోకి వచ్చాయి. ఇండిగో దీని కోసం సిద్ధంగా లేదు. జనవరి 2024లో, పైలట్ యూనియన్ ఢిల్లీ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో పైలట్‌ల ఎక్కువ పని గంటలు, అలసట కారణంగా విమాన భద్రత సమస్యను లేవనెత్తారు. హైకోర్టు ఆదేశాల మేరకు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ) ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనల్లో మార్పులు చేసింది. ఈ నిబంధనలు రెండు భాగాలుగా అమలు చేయాలి.జూలై 1, 2025న, పైలట్‌లకు విశ్రాంతినిచ్చేందుకు ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనలు అమలులోకి వచ్చాయి. దీని ప్రకారం, ఎయిర్‌లైన్ కంపెనీలు పైలట్‌లకు వారానికి 36 గంటలకు బదులుగా 48 గంటల విశ్రాంతి, అంటే రెండు రోజుల వీక్లీ రెస్ట్ ఇవ్వడం తప్పనిసరి. ఈ సమయంలో సెలవులను వీక్లీ రెస్ట్‌గా పరిగణించడాన్ని నిషేధించారు. పైలట్ ఎంత తక్కువ అలసిపోతే, విమానం అంత సురక్షితంగా ఉంటుందనేది దీని లక్ష్యం. కానీ ఈ నిబంధనలు పైలట్‌ల లభ్యతను 15–20% తగ్గించాయి. రెండో దశలో, నవంబర్ 1 నుంచి, DGCA పైలట్‌లు, ఇతర సిబ్బందికి నిరంతర నైట్ షిఫ్ట్‌లపై కూడా నిషేధం విధించింది.ముందు వారానికి 36 గంటల విశ్రాంతి లభించేది, ఇప్పుడు 48 గంటలు తప్పనిసరి. అంటే, ప్రతి పైలట్ వారానికి దాదాపు ఒక రోజు తక్కువగా విమానం నడపవచ్చు.రాత్రి డ్యూటీని ఇంతకు ముందు రాత్రి 12 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు పరిగణించేవారు, ఇప్పుడు ఉదయం 6 గంటల వరకు. అంటే, మరో గంట పెరిగింది.ఒక వారంలో పైలట్ కేవలం 2 నైట్ ల్యాండింగ్‌లు మాత్రమే చేయవచ్చు, ఇంతకు ముందు 6 వరకు అనుమతి ఉండేది. రెండు రాత్రుల కంటే ఎక్కువ నైట్ డ్యూటీని నిరంతరం చేయకూడదు.అత్యంత ప్రమాదకరమైన నిబంధన ఏమిటంటే, విమానం రాత్రి 12 గంటల తర్వాత కూడా 1 నిమిషం నడిస్తే, మొత్తం డ్యూటీని నైట్ డ్యూటీగా పరిగణిస్తారు. పైలట్ మరుసటి రోజు ఉదయం 1-2 విమానాలను నడపలేదు.

# సాయి ఈశ్వరాచారి మరణం తీరని లోటు

## ఈ మరణానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి : ఆర్. కృష్ణయ్య డిమాండ్

BC హక్కుల సాధన కై ఆత్మాహుతి చేసుకుని, చికిత్స పొందుతూ మరణించిన సాయి ఈశ్వరాచారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి ?2 కోట్ల నష్టపరిహారం అందజేయాలని,500 గజాల స్థలం కేటాయించాలని,కుటుంబ సభ్యుల్లో ఒకరికీ ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని సాయి ఆత్మకు శాంతి చేకూరేందుకు స్థానిక ఎన్నికలు వాయిదా వెయ్యాలి. నిర్వహించాలని, బిసిలకు 42% రిజర్వేషన్లతోఎన్నికలు జరపాలని డిమాండ్ చేసారు.సాయి ఈశ్వరాచారి పార్థివదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించిన వారిలో ఆర్. కృష్ణయ్య, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, గుజ్జ సత్యం, డా. ర్యాగా అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు. బిసి రిజర్వేషన్ల అమలు, ప్రయోజనాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే ఈ విషాదానికి కారణమని నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.జగద్గిరిగుట్ట బీరయ్య నగర్‌లోని ఆయన నివాసానికి శనివారం నాడు చేరుకున్న బిసినాయకులు, వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు పుష్పమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. సాయి ఈశ్వర్ ను స్మరిస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వంకు వ్యతిరేకంగా పెద్దఎత్తున్న నినాదాలతో ప్రాంతమంతా హోరెత్తించారు. సాంస్కృతిక కళాకారులూ ఉద్యమ పాటలు



పాడారు. "సాయి ఈశ్వరాచారి త్యాగం వెలకట్టలేనిది. ప్రజల ఆవేదనను ప్రభుత్వం తేలికగా తీసుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. . ఆయన ఆశయ సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం," అని కృష్ణయ్య తెలిపారు. స్థానిక ఎన్నికలను వెంటనే వాయిదా వెయ్యాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తోని ఎన్నికలు జరపాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కనువిప్పు తెచ్చుకొని కామారెడ్డి బి.సి డిక్లరేషన్ లోని హామిలన్ని నేరవేర్చలన్నారు. రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ"సాయి ఈశ్వరాచారి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. ఇంత గంభీరమైన సంఘటన జరిగినా ప్రభుత్వం స్పందించకపోవడం, నియంత్ర వైఖరికి నిదర్శనం అన్నారు. సాయి కుటుంబాన్ని ప్రభుత్వం సముచితంగా ఆదుకోవాలని ఇప్పటికైనా ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్ణయాలు వెంటనే చేపట్టాలని అయన కోరారు. జాతీయ %దీజ% సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డా. ర్యాగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ "బిసిల హక్కుల సాధన కోసం ప్రాణత్యాగాలు చేసే పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం అన్నారు. సాయి ఈశ్వర్ మరణం తెలంగాణా ప్రభుత్వంకు తీవ్రమైన హెచ్చరిక," అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మాట్లాడుతూ "మన హక్కుల కోసం పోరాటం చేస్తున్న BC-బహుజన యువకులు ఇలాంటి చర్యలకు దిగడం మన సమాజానికి ఎంతో బాధాకరం. తెలంగాణ సాధనలో 1,200 మందికి పైగా BC, బహుజన, వంచిత వర్గాల బిడ్డలు ప్రాణాలు అర్పించారు. ఇక చాలు ఇక నుంచి బలిదానాలు కాదు ు పోరాటమే మార్గం," అని స్పష్టం చేశారు.



## సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వచ్చిందన్నారు. ఆ మహనీయుడు అంబేద్కర్ గారికి ఘనంగా నివాళులర్పించామన్నారు.ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని కేటీఆర్ తెలిపారు. సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టాలు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని పేర్కొన్నారు. ఈ దేశంలో 92 శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని చెప్పారు. పేదవారి సంక్షేమాన్ని కేసీఆర్ ఎన్నడూ విస్మరించకుండా మానవీయ కోణంలో ఆలోచించారని తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్లలో రూ. 3500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తుచేశారు. కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారని గుర్తుచేశారు. కనీసం పాలకుల్లో చలనం వస్తుందని కేసీఆర్ ఆనాడు పార్టీ తరఫున సాయం చేశారని అన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పరంగా సాయం చేశారని తెలిపారు.నాలుగు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనది నాలుగు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయ్యిందని తెలిపారు. చైనా ఎప్పటికప్పుడు ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకు రాబట్టే ఫలితాలు సాధించిందని పేర్కొన్నారు. అలాంటి వాటిపై ఈ దేశంలో చర్చ జరగదని అన్నారు. అన్నింటికీ మందు పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వకపోవడమే అని తెలిపారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని అన్నారు.మోనోపలీ (ఏకాధిపత్యం) వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందో, ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని కేటీఆర్ తెలిపారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయని తెలిపారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, ఇతర మౌలిక సదుపాయాల సంస్థలను కేంద్ర ప్రభుత్వం కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని అన్నారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని అన్నారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదని తెలిపారు. కేంద్రం ఐదు రోజుల తర్వాత స్పందించడం వల్ల ఎయిర్‌పోర్టులు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లుగా మారాయని అన్నారు. కొత్త లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే ఇండిగో వల్ల జరిగిన అసౌకర్యం మిగతా రంగాలకు విస్తరిస్తుందని అన్నారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఏ కార్మిక సంఘంతో కలిసి బీఆర్‌టీయూ () పనిచేసినా అభ్యంతరం లేదని తెలిపారు. ఇప్పుడు ఏ ఎన్నికలు లేవు, బీఆర్‌టీయూ ఎవరితోనైనా పని చేయొచ్చని పేర్కొన్నారు.లేబర్ కోడ్‌లు రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకుంటే దేశానికి దిక్సూచి అవుతుందని చెప్పారు.సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని కేటీఆర్ ప్రశ్నించారు. ఇక్కడి నుంచే పోరాటాన్ని మొదలుపెడదామని పిలుపునిచ్చారు. ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని.. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని అన్నారు. దీనిపై వరంగల్‌లో తదుపరి రౌండ్ టేబుల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

## గిరిజనులకు జీవనోపాధి మార్గాలు పెంచాలి

**అల్లూరి సీతారామరాజు జిల్లా :** అడవిని నమ్ముకొని బతికే గిరిజనుల జీవన ప్రమాణాలు పెరిగేలా యంత్రాంగం పనిచేయాలి. వారి ఆదాయ మార్గాలు పెంచాలి. దానికి తగినట్లుగా ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. అటవీ ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఎకో టూరిజం, పర్యాటకం పెంపు వంటి కీలకమైన అంశాలను ప్రాతిపదికగా తీసుకొని గిరిజన యువతలో నిరుద్యోగ సమస్య లేకుండా చేయాలన్నారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పీ అమిత్ బర్దర్ లతో ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ గా పనిచేసి, ప్రస్తుతం చిత్తూరు కలెక్టర్ గా సేవలందిస్తున్న సుమిత్ కుమార్, గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సతీష్ కుమార్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా అటవీ ప్రాంతంలో గంజాయి నిర్మూలన అంశంపైనా చర్చించారు.

శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ప్రపంచం వేగంగా ముందుకు వెళుతోంది. దేశంలోనూ గణనీయమైన మార్పులు వస్తున్నాయి. దీన్ని అందిపుచ్చుకోవాలి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని వారి శక్తిని, శ్రమను ఉపయోగించుకొని వారి జీవన ప్రమాణాలను పెంచాలి. అటవీ ఉత్పత్తులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్ కి ఎంతో డిమాండ్ ఉంది. కాఫీ తోటలతోపాటు అడవిలో విరివిగా దొరికే ఉత్పత్తులను సాగు చేసేలా ప్రోత్సహించాలి. మార్కెట్ డిమాండు అనుసారం అటవీ ఉత్పత్తులను విరివిగా పెంచేలా చూడాలి. నిత్యం గిరిజనులతో మమేకం కావడం, వారి ఆలోచనలను వినడం, వారికి సహాయం చేయడం మర్చిపోవద్దు. వారిలో నూతన ఉత్తేజం నింపేలా కొత్త కార్యక్రమాలతో ఎప్పటికప్పుడు ముందుకు సాగాలి. గిరిజనుల ఆదాయం పెరగాలి. వారికి అన్ని సదుపాయాలు, సౌకర్యాలు అందాలి. విభిన్న మార్గాల్లో ఎలా ఆదాయం పొందాలో యువతలో స్ఫూర్తి నింపి, వారిని ఎంటర్ ప్రెన్యూర్స్ గా తీర్చిదిద్దాలి. వారిలో ఆత్మవిశ్వాసం పెంచేలా చేయాలి. ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకురావాలి.

## రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించేది బిజెపి ఉల్లంఘించేది కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

అందించింది. అయితే ఈ రాజ్యాంగాన్ని వరుసగా ఉల్లంఘించిన కాంగ్రెస్ పార్టీ దాదాపు 60 సంవత్సరాలు దేశాన్ని పాలించిన సమయంలోనే, అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగాన్ని అనేకసార్లు మార్చే ప్రయత్నం చేసింది. ఎమర్జెన్సీ విధించి మౌలిక హక్కులను తొక్కిన ఘనత కూడా కాంగ్రెస్‌కే సొంతం.అంబేద్కర్ గారికి భారతరత్న ఇవ్వని పార్టీ – కాంగ్రెస్, 1955లో నెహ్రూ గారికి, తరువాత ఇందిరా గాంధీకి భారతరత్న ఇచ్చినా, రాజ్యాంగ నిర్మాత, నిష్కళంక దేశభక్తుడు అంబేద్కర్ కు దేశ అత్యున్నత పురస్కారం ఇచ్చే ప్రయత్నం చేయలేదు.భారత రాజ్యాంగానికి, సామాజిక న్యాయ సంస్కరణలకు డాక్టర్ అంబేద్కర్ అసమానమైన కృషి చేసినప్పటికీ, కాంగ్రెస్ ఆయనకు దక్కాల్సిన గుర్తింపును ఇవ్వలేదు. 1990లో బిజెపి మద్దతుతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు మరణానంతరం భారతరత్న లభించింది. అంబేద్కర్ గారి స్మారకాలను 'పంచతీర్థాలు'గా నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీ గారిది.నరేంద్ర మోదీ ప్రభుత్వం రావడంతో అంబేద్కర్ గారిని విశ్వవ్యాప్తంగా గౌరవించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టింది.మహూలో భారీ స్మారక నిర్మాణం, నాగ్‌పూర్‌లో వారి జీవితానికి సంబంధించిన క్షేత్ర అభివృద్ధి, ముంబైలో స్మారక ప్రాజెక్టు, లండన్‌లో అంబేద్కర్ గారు చదువుకున్న ఇంటిని భారత ప్రభుత్వం కొనుగోలు చేసి మెరుగైన లైబ్రరీగా ఏర్పాటు, ఇవన్నీ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచనలను ఎంత గౌరవిస్తుందో చూపుతాయి.దళిత–బీసీ వర్గాల కోసం పోరాడేది బిజెపి, మాటలు చెప్పేది కాంగ్రెస్.అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడారు. అదే స్ఫూర్తితో బిజెపి కూడా బడుగు%–%బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడుతుంది.కానీ ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ చేసి ప్రజలను మోసం చేసింది. బీసీలకు అన్యాయం జరుగుతుందని బాధపడి బీసీ యువకుడు ఈశ్వర్ చారి అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన చాలా బాధాకరం.ఆ యువకుడి కుటుంబానికి సంతాపాన్ని, పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.యువత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను, అన్యాయంపై పోరాడండి, కానీ ప్రాణాలు తీసుకోవద్దు. బతికి పోరాడితేనే మార్పు తేవచ్చు. చావు కాదు, చైతన్యమే సమాజాన్ని మార్చుతుంది.అంబేద్కర్ గారి ఆలోచనలు – దేశానికి శాశ్వత దిక్సూచి.అంబేద్కర్ దేశవ్యాప్తంగా ప్రతి పేద%–%బలహీన వర్గాల ప్రజలకు నాయకుడు. వారి ఆలోచనలను అనుసరించే బాధ్యత మనందరిదీ.ఈరోజు బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తరపున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గంలో నడవడం బిజెపి ప్రభుత్వ ధ్యేయం – ధర్మం – దిశ.అని అన్నారు.

## కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదు


(మొదటి పేజీ తరువాయి)

ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు.రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక ప్రపంచ ఆటగాడివా అని ప్రశ్నించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు.మూటలు, వాటాలు, కమీషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 6(వాయిస్ టుడే): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నేషనల్ దళిత సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు అధ్యక్షతన ఆదర్శనగర్ ఆడిటోరియంలో ఘనంగా అంబేద్కర్ కి నివాళులు అర్పించి రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన మన రాజ్యాంగం నిర్మించిన అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం దళితులపై దాడి చేస్తుందని రాజ్యాంగాన్ని మార్చి మను వాదాన్ని ప్రవేశ పెట్టాలని ఆర్ఎస్ఎస్ ప్రయత్నిస్తుందని గత ప్రభుత్వం దళితులను పట్టించుకోలేదని అన్నారు సమాధిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ అమలు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు రాజ్యాంగం ప్రకారం పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాలమర్ బాబు,జాతీయ ఉపాధ్యక్షులు బాబురావు, రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు మూడు ఐలయ్య గౌడ్,అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు జమ్స్, దళితసేన దళిత సేన ప్రధాన కార్యదర్శి వై బాలరాజు, రాష్ట్రీయ దళిత సేన జాతీయ మహిళ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ, యువజన విభాగం అధ్యక్షులు ఆనంద్ బాబు,126 కాంగ్రెస్ అధ్యక్షులు కే గణేష్ 127 కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బి శివకుమార్, మాధవి రాణి కమల దళిత నాయకులు హనుమకొండ ప్రేమ్ కుమార్ విజయ భాస్కర్ రావు సిద్ధన్న బూరుగుర్ రవి కళాకారుల శంకర్ బృందం సంస్కృతి కార్యక్రమాన్ని నిర్వహించారు..



## అందరికీ అందుబాటులో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(వాయిస్ టుడే): 132 – జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

కుత్బుల్లాపూర్ డిసెంబర్6( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ –బి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఆకర్షితులై మహమ్మద్ హనీఫ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్బంగా హన్మంతన్న మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు..ఆదేవింధంగా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని, తెలిపారు. ప్రతి తెల్ల కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు ప్రభుత్వ%శీ% ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డుల పంపిణీ, ఏ ప్రభుత్వం చేయని పనిని ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. కాలనీ సంక్షేమ అభివృద్ధి లో తాను ఎల్లప్పుడు ముందు ఉంటానని తెలియచేసారు. పార్టీ లో చేరిన వారు నవీన్ గౌడ్, కృష్ణ గౌడ్, ప్రభు గౌడ్, ప్రశాంత్ కుమార్, మహమ్మద్ జైబుయిన్ , విష్ణు వర్ధన్, ఎల్లయ్య, రాములు, వెంకటయ్య, మధుసూదన్ గౌడ్, ప్రభావతి , వెంకటమ్మ , హాలీ బేగం, నాగరాణి, అరుణ , లావణ్య, రాణి, పద్మమ్మ, యాదమ్మ, వనిత ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



## వృత్తి నైపుణ్య శిక్షణ సర్టిఫికెట్లు ప్రధానం

హైదరాబాద్ :డిసెంబర్ 06బీ( వాయిస్ టూ డే) మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం, మిట్ట ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కాచిగూడలోని మున్నూరు కాపు సంఘంలో వృత్తి నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ పర్యాటక మరియు అతిథి సత్కార నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకటరమణ మరియు మిట్ట ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిట్ట వినోద్ ముఖ్యఅతిథిగా పాల్గొని సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటరమణ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహం మిట్టా ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దీపాల సురేష్, ఆకుల పాండురంగారావు, దదువై రాఘవేందర్, మందా సూర్య ప్రకాష్, పంజరి సంజయ్ నారాయణ, ఏక రాజేందర్ దాదువై రాధాకృష్ణ, మల్లేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, డిసెంబర్ 6(వాయిస్ టుడే) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కెపిహెచ్బి కాలనీ ఫోర్త్ ఫేస్ లో బాబ్జి ఆధ్వర్యంలో, మరియు బోయిన్ పల్లి లో దండుగుల యాదగిరి ఆధ్వర్యంలో ఉన్న ఆయన విగ్రహానికి రమేష్ గారు స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ లేని స్థాయి నుంచి దేశఅత్యున్నత స్థాయికి ఎదగడం అంటే సామాన్య విషయం కాదని అలాంటి వ్యక్తి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రాసి భారత ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, అప్పారావు, శివ చౌదరి, నలినీకాంత్, శ్రీరాములు, రాజు ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్ రాజేందర్, అస్లాం సోఫీ, షహేన్షా, గౌస్ ,అక్రమ్ ,అస్లాం పాషా, రజిత ,సంధ్య ,కల్పన, సభ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ఉద్యమకారుడు అమరవీరుడు సాయి ఈశ్వరా చారి మృతదేహాన్నికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్

కూకట్‌పల్లి, డిసెంబర్ 6(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం జగద్గిరిగుట్టలో 42% బీసీ రిజర్వేషన్ల కోసం సాగుతున్న ఉద్యమంలో భాగంగా తన ప్రాణాలని అర్పించిన అమరవీరుడు సాయి ఈశ్వరా చారి పార్థిక దేహానికి జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, కుత్బుల్లాపూర్ ఇంచార్జి నందగిరి సతీష్ నివాళ్ళులు అర్పించారు. ఈ నేపథ్యంలో

సాయి ఈశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి అమరవీరుని కుటుంబానికి మనోధర్యం కల్పించి అర్థిక సహాయంగా ప్రేమ్ కుమార్ వారికి రూ. 25 వేల సహాయం చేయ్యటం జరిగింది. బీసీ హక్కుల కోసం పోరాడుతూ అమరుడైన సాయి ఈశ్వరా చారి త్యాగం వృథా కాకుండా ఉండేలా పార్టీ తరఫున న్యాయపోరాటం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. సామాజిక న్యాయం కోసం, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం ఒక యువ ఉద్యమకారుడు ప్రాణత్యాగం చేయడం ఎంతో బాధాకరమని, అలాంటి త్యాగాలు ప్రభుత్వాన్ని కదిలించేలా ప్రజా ఉద్యమాలు మరింత బలపడాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దుర్గా ప్రసాద్ , వేముల మహేష్, కలిగినీడి ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్, వీర గడ్డం, కార్యకర్తలు, హాజరై సాయి ఈశ్వరా చారికి నివాళులు అర్పించారు.





## ఖమ్మం రైలు సదుపాయాల విస్తరణకు ఎంపీ వద్దిరాజు డిమాండ్

### రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌కు వినతిపత్రం అందజేత

న్యూ ఢిల్లీ, డి.05: వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరానికి తగిన రైలు సదుపాయాలు అందించడం అత్యవసరమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర రైల్వే శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పార్లమెంట్ ప్రాంగణంలో రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కరోనా సమయంలో రద్దు చేసిన పలు ప్యాసింజర్ రైళ్లను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఖమ్మం నగరం విస్తీర్ణం, జనసాంద్రత, ప్రయాణీకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో పలు సూపర్ ఫాస్ట్ రైళ్లకు ఖమ్మం స్టేషన్‌లో హాల్టింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా గయా మాస్, స్వర్ణ జయంతి, జైపూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదల ఖమ్మం నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణీకులకు ఎంతో ఉపశమనంగా ఉంటుందని పేర్కొన్నారు.

శబరిమల యాత్రికుల సౌకర్యార్థం కేరళ ఎక్స్‌ప్రెస్సు ఖమ్మంలో ఆపాల్సిందిగా వినతిపత్రంలో సూచించారు. గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధితో పాటు శాతవాహన, ఇంటర్‌సిటీ రైళ్ల నిలుపుదలను పునరుద్ధరించాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తెచ్చారు. కరోనా సమయంలో నిలిపివేసిన కాజీపేట–విజయవాడ, డోర్నకల్–భద్రాచలం, కాజీపేట–మణుగూరు, కొల్లాపూర్ ప్యాసింజర్ రైళ్లను తిరిగి నడిపించాలని డిమాండ్ చేశారు. అలాగే కాకతీయ ప్యాసింజర్ రైలుకు తడికలపూడి, చీమలపాడు, బేతంపూడి స్టేషన్లలో హాల్టింగ్ ఇవ్వాలని సూచించారు. భక్తుల, ఉద్యోగుల సౌకర్యం దృష్ట్యా కాజీపేట–విజయవాడ ప్యాసింజర్ రైలును తిరుపతి వరకు పొడిగించాలని, కొత్తగూడెం జిల్లా భద్రాచలం రోడ్ స్టేషన్ నుంచి ఉదయం పూట సికింద్రాబాద్‌కు కొత్త రైలు ప్రారంభించాలని ఎంపీ వద్దిరాజు కోరారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని, సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు ఎంపీ వెల్లడించారు.



## అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ సింహపురి కాలనీ బీఆర్ఎస్ నాయకులు మణి వారి స్వగృహంలో ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బెంబడి బుచ్చిరెడ్డి, నాయకులు అశోక రెడ్డి, అంజి రెడ్డి, రాజీ రెడ్డి, దుర్గారావు మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..



## సాయి ఈశ్వర్ చారీకి సిపిఐ నివాళులు

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 6(వాయిస్ టుడే): బీసీ రిజర్వేషన్ కోరుతూ ఆత్మహత్యకు పాల్పడి మరణించి సాయి ఈశ్వర్ చారీ కి నేడు సిపిఐ ఆధ్వర్యంలో వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆత్మహత్యలతో ఏమీ సాధించలేమని పోరాడితేనే హక్కులు సాధించగల్గుతమని కావున ఆత్మహత్యలు ఎవరు చేసుకోవద్దని,వారి కుటుంబానికి సిపిఐ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, కే వెంకటేష్, భీమేష్, శ్రీనివాస్ చారి, ప్రభాకర్, సంజీవ్, వంశీ, నరసింహ జర్నలిస్ట్ నాయకులు తొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 7 డిసెంబరు 2025

## కన్న తల్లిదండ్రుల స్మరణలో సేవా తర్పణం

**దిగ్విజయంగా 25వ వారం అన్నసమారాధన**

**125 మందికి కంటి పరీక్షలు.. 900 మందికి అన్నదానం**

**సేవలో ఉన్న సంతృప్తి ఎందులోనూ లేదు: రాహుల్ ప్రదీప్**



కూకట్‌పల్లి, డిసెంబర్ 6(వాయిస్ టుడే): జన్మనిచ్చిన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఆకలిగొన్న వారికి అన్నం పెట్టడం, చూపు మందగించిన వారికి వెలుగునివ్వడం ఎంతో సంతృప్తినిస్తోందని, అమ్మానాన్నల పేరుతో చేస్తున్న ఈ సేవలో ఉన్న ఆనందం మరెందులోనూ లేదని మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ఎండీ, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాహుల్ ప్రదీప్ పేర్కొన్నారు. తల్లిదండ్రులు కీ.శే. దాసరి శ్రీనివాస్ రావు, ప్రసన్న జ్ఞాపకార్థం ఆయన చేపట్టిన సేవా యజ్ఞం శనివారంతో 25వ వారానికి చేరుకుంది. కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ భాగ్యనగర్ కాలనీలోని జేసీ బ్రదర్స్ వెనుక ఉన్న ప్రాంగణంలో నిర్వహించిన 25వ వారం అన్నసమారాధన, ఉచిత కంటి వైద్య శిబిరం దిగ్విజయంగా ముగిశాయి. గ్లోబల్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి జరిగిన ఈ శిబిరంలో సుమారు 125 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ తిరుమలరావు, గ్లోబల్ హాస్పిటల్ సెంట్రల్ హెడ్ మాధవి చౌదరి పర్యవేక్షణలోని వైద్య బృందం ప్రజలకు సమగ్ర పరీక్షలు చేసి, దృష్టి లోపాలు, గ్లాకోమా వంటి సమస్యలను గుర్తించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తగు వైద్య సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో దాదాపు 900 మందికి పైగా పాల్గొని భోజనం చేశారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను స్మరించుకుంటూ, సాటివారికి సాయపడాలని రాహుల్ ప్రదీప్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. స్థానిక ప్రజలు, వయోజనులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.



## ఇందిరాపార్కు వద్ద చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్**

నాచారం (వాయిస్ టుడే):కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన సందర్భంగా రేపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు N. రాంచందర్ రావు ఆధ్వర్యంలో 7 ఆదివారం ధర్నా చౌక్ వద్ద నిర్వహించబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. నాచారంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపాల్ గౌడ్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. అబద్దాలను అచ్చు గుద్దినట్టు చూపించే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు అని చెప్పి ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించాడని ఆరోపించారు. ప్రజలు రేవంత్ రెడ్డిని గుడ్డిగా నమ్మి ఓట్లేసారని ఇప్పుడు నెత్తి కొట్టుకుంటున్నారన్నారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందా లేదా అని ఉన్నప్పుడే తెలంగాణను దోచుకోవాలన్నట్టు కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. ఆరు గ్యారెంటీలలో పూర్తిస్థాయిలో ఏ ఒక్క గ్యారంటీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షుడు కుమ్మగల్లు నవీన్ కుమార్, సీనియర్ నాయకులు మల్కా ప్రకాష్,రాజిరెడ్డి పాల్గొన్నారు.



## ఈశ్వర్ చారి కుటుంబాన్ని ఆదుకోవాలి

**తక్షణమే కోటి రూపాయలు మంజూరు చేయాలి.**

**బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి..**

హైదరాబాద్ (వాయిస్ టుడే) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కావాలని పోరాటం చేసి ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి డిమాండ్ చేశారు. తక్షణమే కోటి రూపాయలు మంజూరు చేయాలని కోరారు. శనివారం ఈశ్వర్ చారి మృతదేహానికి ఎంపీ ఆర్ కృష్ణయ్య, మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, కుందారం గణేష్ చారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గణేష్ చారి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ ఫలాలు రాష్ట్రంలోని రెండున్నర కోట్ల బీసీలకు అందాలనే ఉద్దేశంతో ఆత్మహత్య చేసుకున్నందున బీసీ సమాజం మొత్తం ఆయన కుటుంబానికి అండగా ఉండాలని సూచించారు. ఈశ్వర్ చారి కి ముగ్గురు చిన్న పిల్లలు తల్లి భార్య ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి కోటి రూపాయలతో పాటు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలానే ఎలాంటి జాప్యం చేయకుండా బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఆందోళనలు మరింత తీవ్రతరమయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# ఎండి ఎంఎస్ ఫలితాలలో అసమానతలపై సమగ్ర విచారణ జరపాలి

**మా భవిష్యత్తును ప్రభావితం చేయకుండా రీవాల్యుయేషన్ తప్పనిసరి చేయాలి...**

**పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యుల ఆందోళన...**




సికింద్రాబాద్, నవంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎండి ఎంఎస్ ఫలితాలలో వచ్చిన అసమానతలపై సమగ్ర విచారణ జరపాలనీ, మా భవిష్యత్తును ప్రభావితం చేయకుండా రీవాల్యుయేషన్ తప్పనిసరి చేయాలని పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్యుల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇంద్రపార్క్ ధర్నా చౌక్ వద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యులు డాక్టర్ వెంకటేష్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్ గుప్తా, డాక్టర్ ఎండి ముక్రం, డాక్టర్ కే పి ఆర్, డాక్టర్ ప్రశాంత్ లు హాజరై మాట్లాడారు. కాళోజీ నారాయణ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ప్రకటించిన ఎండిఎంఎస్ పరీక్ష ఫలితాలలో తీవ్రమైన అక్రమాలు అసమానతలు ఉన్నాయని ఆరోపించారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యుల పరీక్షల్లో ఉత్తమ సమాధానాలు అందించిన కూడా అత్యంత మార్కులు ఇచ్చి అక్రమాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సిలబస్ కు సంబంధంలేని బౌన్సర్ ప్రశ్నలు రావడం కేవలం ఒకేసారి మాత్రమే రివాల్యుయేషన్ జరగడం వలన పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్యులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష పత్రాలు అనుభవం లేని ప్రొఫెసర్ల చేత దిద్దించారని అనుమానం వ్యక్తం చేశారు. పరీక్ష విధానంలో తీవ్ర అస్పష్టతలు ఉన్నాయని ఒక్కో పేపర్‌కు 40 మార్కుల పద్ధతిని అనుసరిస్తున్నప్పటికీ, పాస్ మార్కులు, అగ్రిగేషన్ లెక్కల్లో పెద్ద తప్పులు చోటుచేసుకున్నాయి. రెండుసార్లు ఎవాల్యువేషన్ చేయడం ఎన్ ఎం స మార్గదర్శకాల్లో ఉండగా, ఒక్కసారి మాత్రమే పేపర్లు పరిశీలించారు అని తెలిపారు. ఫలితాలలో వచ్చిన ఈ అసమానతలు మా భవిష్యత్తును ప్రభావితం చేస్తున్నాయి. అందుకే రీవ్యాల్యువేషన్ తప్పనిసరిగా చేయాలి"అని వైద్యులు డిమాండ్ చేశారు.



## లాలాగూడ వర్క్ షాప్‌లో అంబేద్కర్ వర్ధంతి

నాచారం (వాయిస్ టుడే):లాలాగూడ లోని రైల్వే వర్క్ షాప్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.క్యారేజ్ వర్క్ షాప్ అసిస్టెంట్ సెక్రటరీ గొల్లూరి వెంకటేష్ దేవరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో రైల్వే ఉద్యోగులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బి సాయి వరప్రసాద్, బి.నర్సింగ్ రావు, వినోద్ బాబు, రవిశంకర్, షకీల్ అహ్మద్, కౌశల్, కర్పాకర్, వేణు, దేవిలాల్. తదితరులు పాల్గొన్నారు



## ఆత్మవిశ్వాసం పెంపొందించి నమ్మకం కలిగే క్రీడాకారులను తీర్చిదిద్దాలి : మారుతి వరప్రసాద్

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): క్రీడాకారుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడం తోపాటు తనను తాను రక్షించుకునే విధంగా,వారికి నమ్మకం కలిగే విధంగా తీర్చిదిద్దాలని తైక్వాండో చాంపియన్ షిప్ అసోసియేషన్ కోశాధికారి సీహె మారుతి వరప్రసాద్ అన్నారు. 2 వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఇంటర్ స్కూల్ ,తైక్వాండో సబ్ జూనియర్ 2025 పోటీలు సరూర్నగర్,ఇండోర్ స్టేడియం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఆత్మరక్షణతోపాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకోవచ్చన్నారు. అనంతరం మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ పిల్లల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని వారు అన్నారు. ప్రతి పోటీల్లో జయ అపజయాలు సర్వసాధారణమని, ఓడిపోయామని కుంగిపోరాదని వారు సూచించారు. మరోసారి ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుందన్నారు. ఈ పోటీలలో 400,మంది పాల్గొనగా విజేతలకు మీర్ వహాజ్ అలీఖాన్, మహేశ్వర్, మల్లిక, గుర్రం కృష్ణ, నరసింహ, బి, కృష్ణ,సర్టిఫికేట్లు అందజేశారు.

## మల్లాపూర్‌లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా వద్ద అరుంధతి సంక్షేమ సంఘం అధ్యక్షులు యెడల గణేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ వివక్ష అసమానతలు లేని సమాజం కోసం అంబేద్కర్ కృషి చేశారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు..ఈ కార్యక్రమంలో. కమిటీ సభ్యులు కంపల్లి రవి,టీ.వెంకట్ ప్రసాద్,దోర్నాల శ్రీనివాస్, చెడ్ పల్లి మురళి, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పడిపూజ కు సామాగ్రి అందజేసిన ముషీరాబాద్ శాసనసభ్యులు

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): రామ్‌నగర్‌లో ప్రతి సంవత్సరం అత్యంత వైభవంగా గురు స్వామి తల్లారి వినోద్ ముదిరాజ్, తల్లారి శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహిస్తారు. ఈ అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించడానికి పూజకు అవసరపడే సామాగ్రిని ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, వివిధ డివిజన్ల ప్రెసిడెంట్లు శంకర్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, వై శ్రీనివాస్, వల్లాల శ్యామ్ యాదవ్, కార్యదర్శులు సురేందర్, ఆకుల అరుణ్ కుమార్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ గుప్తా, శ్రీధర్ చారి, శివ ముదిరాజ్, ఆకారం శ్రీనివాస్, ప్రవీణ్ ముదిరాజ్, బల్వంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహాలకో చౌక్ (స్టాట్యూచౌక్) పెట్టండి

**భారతదేశంలోని ముఖ్యమంత్రులారా..!!**

**రవీంద్రభారతిలో ఎన్ని విగ్రహాలకు స్థలం ఉంది**

**రవీంద్రభారతిలో**
**ఇంకా ఎన్ని విగ్రహాలకు స్థలంఉంటుంది.**

**కనీసం ప్రతి విగ్రహానికి**
**10 నుంచి 15 అడుగుల విస్తీర్ణం కావాలి.**

**ఇలా విగ్రహాలను నింపుకుంటూ పోతే... – భవిష్యత్తులో అమరుల జయంతులు వర్ధంతులకే రవీంద్ర భారతి పరిమితమయ్యే అవకాశం ఉంది.**



హైదరాబాద్, డిసెంబర్ 06(వాయిస్ టుడే) : భారత ప్రజలందరి తరపున మీకు నమస్కారాలు ప్రజల పెరుగుదలతో పాటు పురస్కార గ్రహీతలు ప్రవీణులు, సాహితీవేత్తలు,రాజనీతిజ్ఞులు ఇలా ప్రజాప్రాచుర్యం పొందిన మహానుభావుల సంఖ్య దినదినం పెరుగుతూనే ఉంటుంది. కాస్త పలుకుబడి తోడైతే చాలు నగరం నడిబొడ్డులో విగ్రహాలు నిలబెట్టుకోవటానికి పెద్దగా ఆటంకాలు ఉండట్లేదు. విగ్రహాలు ఎవరు పెడుతున్నారు, ఎవరివి పెడుతున్నారనే దానికన్నా ఎక్కడ పెడుతున్నారు అనేది కూడా పర్మిషన్ ఇచ్చే స్థానంలో ఉన్న అధికారులు పాలకులు విచక్షణతో నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక్క హైదరాబాద్ నగరాన్ని పరిశీలిస్తే రోజు రోజుకి వలసలు పెరిగి గంట గంటకు జనసాంద్రత పెరుగుతున్న రాష్ట్ర రాజధాని ప్రాంతం ఇది. నగరంలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అధికారిక అనధికారిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రవీంద్ర భారతి ఓ ప్రధాన వేదికగా ఉంది. జనాభా పెరిగినంత తేలికగా రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక వేదికల వైశాల్యం పెరగదు కదా. దేశంలోనూ రాష్ట్రంలోనూ ప్రాచుర్యం పొందిన నటులు కళాకారులు రాజకీయ నాయకులు వివిధ రంగాల్లోని నిష్ణాతులు గణనీయమే అయినా కుల,మత, ప్రాంత ప్రభావిత పరిస్థితుల్లో ఎవరిని విస్మరించలేని సంకట స్థితిలో పాలకులు కొట్టుమిట్టాడుతారన్నది నగ్నసత్యం. ఒక ఉద్దేశం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటూ పోతే భవిష్యత్తులో ఆ స్థలమంతా వివిధ రంగాలలో ఘనత సాధించిన ప్రముఖుల విగ్రహాలతో నిండిపోతే భవిష్యత్తులో ఏ ఉద్దేశంతో రవీంద్ర భారతి, హరిహర కళాభవన్, త్యాగరాయ గానసభ లాంటి సాంస్కృతిక కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నామో వాటి ఉద్దేశం నెరవేరదేమో అని సందేహం. పాలకులు తమ తాత్కాలిక ప్రయోజనాల కోసం విగ్రహాలు నెలకొల్పగానే సరిపోదు కదా ఇది మొదలుకొని ఆ విగ్రహాల దగ్గర వారి జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించకుండా నియంత్రించ గలరా...? ఆ విగ్రహ మూర్తి పలుకుబడో.. ఆయా కాలానికి తగ్గ ప్రాధాన్యతలో వివాదాలకు కేంద్రబిందువు కాకపోరాదు. ఒకే రోజు ఇద్దరు ముగ్గురు విగ్రహమూర్తుల కార్యక్రమాలు ఒకే పరిమిత ప్రదేశంలో నిర్వహించుకోవలసి వచ్చినప్పుడు, ఆ ప్రధాన వేదికలో మరొక పోటీ కార్యక్రమమో, వైరిపక్షాలకు సంబంధించిన కార్యక్రమము కార్యక్రమము ఉంటే ఉద్రిక్త పరిస్థితులు కూడా నెలకొనే సందర్భాలు లేవని చెప్పలేం. అంతేకాకుండా వేదిక బయట ఒక కార్యక్రమం లోపల ఒక కార్యక్రమం నిర్వహించాల్సిన సందర్భాలు కూడా భవిష్యత్తులో కుల మత వర్గ వైశ్యామ్యాలను వివాదాలను పెంచి ఉద్రిక్త పరిస్థితులను పెంపొందించే పెను ప్రమాదాలు ముందు ముందు రాబోను ఉన్నాయని గ్రహించి రవీంద్ర భారతి లాంటి సాంస్కృతిక కేంద్రాల వద్ద ప్రముఖుల విగ్రహాలకు పర్మిషన్ ఇవ్వకుండా జాగ్రత్త పడుతూ...వీలుంటే ఉన్న విగ్రహాలన్నిటిని ప్రభుత్వం చొరవ తీసుకొని ఒక విగ్రహాల చౌక్ ఏర్పాటుచేసినట్లైతే.. భవిష్య త్తులో సాంస్కృతిక సామరస్య వాతావరణానికి దోహదపడగలదని మనవి.






# కళాశాల పాఠశాలలో జీహెచ్ఎంసి వినూత్న కార్యక్రమాలు

## తడి పొడి చెత్త, టొబాకో వినియోగంపై అవగాహన

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): కళాశాలలో పాఠశాలలో విద్యార్థులకు జిహెచ్ఎంసి సిబ్బంది వినూత్న అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు శనివారం సికింద్రాబాద్ నార్త్ జోన్ బేగంపేట్ సర్కిల్ 30 విభాగం శానిటరీ సూపర్వైజర్ బి.ధన గౌడ్ ఆధ్వర్యంలో మరేడ్పల్లిలోని కస్తూర్బా మహిళ కళాశాల, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు తడి,పొడి చెత్త వేరు చేయడంతో పాటు టొబాకో వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సానిటరీ సూపర్వైజర్ ధనా గౌడ్ మాట్లాడుతూ... ఇంటిలో ఉత్పన్నమయ్యే తడి పొడి వ్యర్థ పదార్థాల చెత్త లను తడి చెత్తగా పొడి చెత్తగా వేరు చేయకపోవడం వల్ల రానున్న రోజులలో వ్యర్థ చెత్త పదార్థాలకు స్థలం ఎక్కువగా అవుతుంది అని మనుషుల మనుగడకు తక్కువ అవుతుందనే ఉద్దేశంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో ఈ సందేశాన్ని సమాజంలో తీసుకు వెళ్లాలని భావనతో సిబ్బంది ఇంటి ముందు వచ్చే స్వచ్ఛ ఆటోలనే తడి పొడి చెత్తను వేరు,వేరుగా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో టొబాకోకు సంబంధించిన ధూమపానాలను వినియోగించడం వల్ల, వినియోగదారుల కంటే పక్కన ఉన్న వారికే ఎక్కువ ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని, సిగరెట్ను వినియోగించి ముట్టించిన వెంటనే భయంకరమైన రసానిక పదార్థాలు ఈ ధూమపానంలో 4000 రకాల రసాయనాక పదార్థాలు ఇమిడి ఉంటాయని, ముఖ్యంగా ఆర్సెనిక్, కార్బన్ మోనాక్సైడ్, ఫార్మల్ 8 అని రకాల వాటి ద్వారా యాక్టు స్మోకింగ్ కంటే ఎక్కువ పాజిటివ్ స్మోకింగ్ చాలా ప్రమాదకరమని ఇది ప్రాణాంతకాన్ని దారితీస్తుందని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, మిత్రులకు బంధువులకు ఈ అవేర్నెస్ తీసుకురావడంలో ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు తడి పొడి చెత్త వేరుతో పాటు టొబాకో పై అవగాహన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సిబ్బంది సానిటరీ జవాన్ కే. రాజు, శంకర్, సంజీవయ్య, ఆంజనేయులు, రాజు, ఆగస్టీన్, ఎస్.ఎఫ్.ఐ.లు కోటి, రేణులత, తోపాటు కళాశాల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో విదేశీ యూనివర్సిటీ లను అనుమతించొద్దు: ఎస్.ఎఫ్.ఐ...

**ఉన్నత విద్యామండలి చైర్మెన్ కు ఎస్ఎఫ్ఐ వినతిపత్రం...**

**మన రాష్ట్ర యూనివర్సిటీలను ప్రపంచ యూనివర్సిటీలుగా మార్చేందుకు ప్రణాళికలు ఉండాలి...**

**ఫారిన్ యూనివర్సిటీలను వెనక్కి తీసుకోకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాం...**

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో గ్లోబల్ సమ్మిట్ పేరుతో విద్యారంగం అభివృద్ధి కోసం అంటూ విదేశీ యూనివర్శిటీలను తెలంగాణ రాష్ట్రానికి తీసుకుని రావడం మానుకోవాలని, విదేశీ యూనివర్శిటీలను అనుమతించోద్దని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు భారత విద్యార్ధి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ఉన్న ఉస్మానియా, కాకతీయ లాంటి యూనివర్శిటీలను ప్రపంచస్థాయి యూనివర్శిటీలతో పోటి పడేలా చేస్తామని చెప్పి ఆస్ట్రేలియా, జర్మనీ, యూ.కె.ల నుండి అక్కడ యూనివర్సిటీలను తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి అనుమతులు ఇవ్వడం అంటే ఈ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను కార్పోరేట్, విదేశీ కబంధహస్తాలకు అప్పజెప్పడమేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందువరుసలో ఉండి ప్రాణాలు కోల్పోయింది మన రాష్ట్ర యూనివర్సిటీల విద్యార్థులేనని చెప్పారు. విదేశీ యూనివర్శిటీలను తీసుకుని వస్తే వారి త్యాగాన్ని అవమానించడమేనని అన్నారు. పోటి ప్రపంచంతో మన విద్యార్థులు పోటి పడాలంటే కావాల్సింది విదేశీ యూనివర్శిటీలు కాదని, వాటితో పోటి పడే సామర్థ్యం అని దాని కోసం నిధులు కేటాయించి, అభివృద్ధి చేయాలని ఎస్.ఎఫ్.ఐ. కోరుతుందన్నారు. ఇక్కడ వనరులు, మానవ వనరులు విదేశీ యూనిట్ వర్శిటిలకు తాకట్టు పెట్టవద్దని తెలిపారు. అలాగే ఇక్కడకు వచ్చే యూనివర్శిటీలు అక్కడ వాటి ర్యాంకులు,క్యాంపస్ వివరాలు ఎమి తెలియకుండా ఒప్పందం చేసుకోని మన రాష్ట్ర విద్యారంగాన్ని దెబ్బతిసే చర్యలు కాంగ్రెస్ పాల్పడవద్దని కోరారు. ఈ విషయమై ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో టి.నాగరాజు, ఎస్.రజనీకాంత్, డి.కిరణ్, ప్రతి కె.అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## డిసెంబర్ 10న చలో ఢిల్లీ....

### గోడ పత్రికను ఆవిష్కరించిన ఆర్ కృష్ణయ్య

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): బీసీల 42% రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ పార్టీపై నిషా నిరసన వ్యక్తం చేయడానికి ఈనెల 10న చలో ఢిల్లీ చేపడుతున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు శనివారం విద్యానగర్ బిసి భవన్ లో సంఘం జాతీయ సెక్రెటరీ బాణాల అజయ్ కుమార్ నేతృతంలో జరిగిన సమావేశంలో చలో ఢిల్లీ పోస్టర్ను డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్,గుజ్జ సత్యం తో కలిసి ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవం హక్కుల సాధన కోసం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాలుగా నష్టపోతున్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కోరారు. జనాభా అత్యధికంగా ఉన్న బడ్జెట్ మాత్రం నామమాత్రంగా ఉందని కేంద్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రెండు లక్షల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. బాణాల అజయ్ కుమార్ అధ్యక్షతన డిసెంబర్ 10న ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్లో జరిగే ఓబిసి సెమినార్ ను విజయవంతం చేయాలని విద్యార్థి సంఘం జాతీయ సెక్రెటరీ బాణాల రేష్మీత్ పిలుపునిచ్చారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన నాయకుడు ఏసూరి మహేష్

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా బన్సీలాల్ పేట్ డివిజన్ న్యూ బోయగూడా కీస్ బ్లాక్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నివాళి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏసూరి మహేష్ పాల్గొని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనాన్ని పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ... ప్రపంచ మేధావిగా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తిగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాలకు సమాన న్యాయాన్ని రచించిన మహా మేధావని అన్నారు. ప్రపంచంలోనే ప్రతి చోట ఆయన విగ్రహాలు ఏర్పాటు చేయడంలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలు మొదటి స్థానంలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. విద్యతో పాటు ఓటు అనే మహా ఆయుధాన్ని ప్రసాదించిన జ్ఞానశీలి బాబా అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కీస్ బ్లాక్ అసోసియేషన్ అధ్యక్షుడు పీ.సుధాకర్, ప్రధాన కార్యదర్శి బిల్డర్ విజయ్, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, శ్రీకాంత్ రెడ్డి, రాంబాబు, జనార్ధన్, శ్రీరాములు, ఏసూరి శ్రీనివాస్, నాగలక్ష్మి, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

## నమ్మకం, నాణ్యత వంటి ప్రమాణాలతో వ్యాపారం చేయాలి: పోతరాజు మహేష్

సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): నమ్మకం నాణ్యత లతో కూఫినటువంటి ప్రమాణాలతో వ్యాపారం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరాజు మహేష్ సూచించారు. ఈ మేరకు హవాయ్ ఎల్ఈడీ స్క్రీన్స్ షోరూం నూతన బ్రాంచ్ ను మెట్టుగూడా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరాజు మహేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ...ప్రతి వ్యాపారంలో నాణ్యత, నమ్మకం వంటి ప్రమాణాలు పాటించాలన్నారు. కస్టమర్లను దేవుళ్ళుగా బావించి నిజాయితీతో కూడిన వ్యాపారం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ నందిరా అలీ, కమర్, వీరా తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ మాజీ విసి ప్రొఫెసర్ డీ సీ రెడ్డి మృతి

### ఓయూ అధ్యాపకుల సంతాపం



సికింద్రాబాద్,డిసెంబర్6(వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా విశ్వవిద్యాలయ మాజీ విసి ప్రొఫెసర్ డీసీ రెడ్డి(86) శనివారం మృతిచెందారు. 1939జవరి 11న జన్మించిన ప్రొఫెసర్ డీసీ రెడ్డి, ఉన్నత చదువులు పూర్తయ్యాక ఓయూ ఈసీఈ విభాగంలో అధ్యాపకులుగా చేరారు. ఓయూలో పలు విభాగాల ఏర్పాటుకు కృషి చేసిన ఆయన ఓయూలో బయోమెడికల్ ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. ప్రొఫెస ర్ డీసీ రెడ్డి 1999 నుంచి 2002వ సంత్సరం వరకు మూడేళ్ల పాటు ఓయూ19వ వైస్ చాన్సలర్గా బాధ్యతలు నిర్వహించి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన హయాంలోనే పీజీ స్థాయిలో ఇంగ్లీష్ మాద్యమాన్ని ప్రవేశ పెట్టారు. అయితే తొలుత ఇంగ్లీష్ మాధ్యమాన్ని విద్యార్తులు తీవ్రంగా వ్యతిరేకించినా తరువాత దాని ప్రముఖ్యతను గుర్తించి ఆయనను ప్రసంశించారు. అటు తరువాత పదవీ విరమణ పొందిన ఆయన చాలా కాలం బయోమెడికల్ ఇంజనీరింగ్ విబాగంలో గెస్ట్ ఫాకల్టీగా కొనసాగారు.

**ప్రొఫెసర్ డీసీ రెడ్డి మృతి పట్ల ఓయూ అద్యాపకుల సంతాపం..**

ఓయూ మాజీ వీసీ ప్రొఫెసర్ డి.సి రెడ్డి మరణం పట్ల ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఓయూ అభివృద్ధిలో ప్రొఫెసర్ డీసీ రెడ్డి సేవలు ఎనలేనివని గుర్తు చేశారు. ఈ మేరకు డీసీ రెడ్డి భౌతిక కాయానికి నివాళుల ర్పించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో సుదీర్ఘ కాలం పనిచేసిన ప్రొఫెసర్ డి.సి రెడ్డి అంకిత భావం, క్రమశిక్షణకు గొప్ప ఉదాహరణగా తెలిపారు. కేవలం బోధనకే పరిమితం కాకుండా,విద్యాపరమైన అత్యున్నత విలువలు, పద్దతులను ప్రవేశపెట్టారని అన్నారు. ప్రొఫెసర్ డి.సి రెడ్డి ఓయూకు ఉపకులపతి గా ఉన్న కాలం 108 సంవత్సరాల చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిన విషయాన్ని వెల్లడించారు. విద్యాబోధన, పరిశోధన, మౌలికసదు పాయాల నాణ్యతను పెంచడానికి ముఖ్యమైన, విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన క్రియాశీలక విద్యా నాయకుడుగా, కఠినమైన క్రమశిక్షణా పరుడుగా ఆయన ప్రవేశపెట్టిన అవసరమైన, ప్రభావవం తమై న సంస్కరణలు తర్వాతి విద్యా నాయకులకు ఒక ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పా యని ప్రొఫెసర్ కుమార్ అన్నారు. విశ్వవిద్యాలయం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపు తుందని స్పష్టం చేశారు. ప్రొఫెసర్ డి.సి రెడ్డికి పలువురు ఓయూ అధ్యా పకులు నివాళులర్పించారు.

## బోయగూడ క్రిస్టియన్ స్మశాన వాటిక సభ్యుల సహకారం అభినందనీయం

### ట్రాఫిక్ సి.ఐ జగన్ రెడ్డి...



సికింద్రాబాద్, డిసెంబర్ 06 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయిగూడ ప్రధాన రహదారిపై ఉన్న క్రిస్టియన్ మైనారిటీ స్మశానం వాటిక వద్ద నిర్మిస్తున్న ప్రహరీ గోడ పనులను క్రిస్మస్ పండుగ నాటికీ పూర్తి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు, ట్రాఫిక్ పోలీస్, లా అండ్ ఆర్డర్ పోలీస్, శాఖ అధికారులతో కలిసి స్మశాన వాటిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఏసీడీపీ నిధుల నుండి దాదాపు 1.08లక్షల రూపాయలతో ఈ ప్రహరీ గోడ, బాత్రూం ల నిర్మాణాననికి తలసాని శ్రీనివాస్ యాదవ్ నిధులు కేటాయించారని, ఈ ప్రహరీ గోడ బోయిగూడ ప్రధాన దారి నుంచి ఉండడం తో పనులు జరిగే సమయంలో ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగుతున్నాయిని, రాత్రి సమయంలో జేసీబీ సహాయంతో పనులను తొందరగా పూర్తి చేయాలనీ చిలకలగూడ ట్రాఫిక్ సీ.ఐ జగన్ రెడ్డి సూచించారు. ప్రహరీ మూల వద్ద ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగుతున్నందువల్ల ప్రహరీని కొద్దిగా వెనక్కి జరిపి నిర్మించాలన్న పోలీసుల విజ్ఞప్తి మేరకు కమిటీ అధ్యక్షులు జయరాజ్ అంగీకారం తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా ప్రహరీ గోడ నిర్మాణానికి అంగీకరించిన జయరాజ్ ను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జగన్ రెడ్డి, చిలకలగూడ డీ.ఐ మోహన్ బాబు లు శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యే తలసాని ఆదేశాల మేరకు గోడ నిర్మాణం, బాత్రూం ల నిర్మాణం, గోడ కు పెయింటింగ్, స్ట్రీట్ లైట్స్ లాంటి పనులను ఈ నెల 20వ తేదీ లోపల పూర్తి చేసి, క్రిస్మస్ లోపల కమిటీ కి అందజేయాలనీ పవన్ కుమార్ గౌడ్ టీ స్టెప్ ఏఈ అఖిల్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఐ రవి కుమార్,లక్ష్మిపతి, ఏసురి మహేష్, శ్రీకాంత్ రెడ్డి,మహేందర్ గౌడ్ సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, రవ, హరి చారి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.





# మఖ్తల్ కోనేరులో ఘనంగా అంజన్నకు చక్రతీర్థ స్నానం



## పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

మక్తల్ డిసెంబర్ 06 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణంలో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామివారికి శనివారం కోనేరులో చక్రతీర్థ స్నానం ఘనంగా నిర్వహించారు. మార్గశిర బహుళ విదియ సందర్భంగా స్వామివారికి ఆలయ ధర్మకర్త పి.ప్రాణేశాచారి ఆధ్వర్యంలో విద్వాన్ రాఘవేంద్ర చార్య వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య చక్రతీర్థం స్థానం నిర్వహించారు. గతంలో దేవాలయంలోనే స్వామి వారికి చక్రతీర్థ స్నానం జరిపించేవారు. కాగా ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి . ప్రత్యేక చొరవ తీసుకొని తన సొంత ఖర్చుతో దశాబ్దాలుగా పాడుబడిన కోనేటిని పునరుద్ధరించిన నేపథ్యంలో ఈ ఏడాది మొదటిసారి పుష్కరిణి (కోనేటి)లో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి చక్రతీర్థ స్థానం వేడుకలను రమనీయంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కోనేటిలో అంజన్న స్వామి చక్రతీర్థ స్నానం వేడుకలను తిలకించి తరించారు. భక్తి గేయాలు భజనల మధ్య ఆద్యంతం చక్రతీర్థ స్నానం వేడుక రమణీయంగా సాగింది.

పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులను ఉద్దేశించి ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి మాట్లాడుతూ.. శనిదోష, అపమృత్యు దోష పరిహారకుడు జాంబవంతుల వారిచే ప్రతిష్టింపబడిన శ్రీ శ్రీ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి అనుగ్రహం ఈ ప్రాంత ప్రజలపై ఉండాలన్నారు. స్వామివారికి బ్రహ్మోత్సవాల్లో 5వ రోజు చక్ర తీర్థం స్థానం నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వామివారిని మండలం రోజులపాటు సేవించిన ఎడల పుత్రర్థులకు పుత్రులను యశార్థులకు కీర్తిని విద్యార్థులకు విద్యను ప్రసాదిస్తారన్నారు. స్వామి వారిని సేవించిన భక్తులకు ఎల్లవేళలా స్వామివారి అభయం లభిస్తుందన్నారు. భక్తితో కొలిచే వారి పాలిట కొంగుబంగారమై స్వామి వారు భక్తులకు ఎళ్లవేలలో అండగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఈవో కవిత, అర్చకులు అరవిందాచారి, ఆనంద తీర్థ చారి, విష్ణు తీర్థ చారి, డీవీ చారి, గోవింద్ రావు, సురేంద్రాచారి, విద్యా సాగర్, వంశీ క్రిష్ణ జోషి, సిబ్బంది శ్రీనివాస్, సత్యనారాయణ,భక్తులు అంజన్ ప్రసాద్, మల్లికార్జున్, విహెచ్పి సత్యనారాయణ, అశోక్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా ఘనంగా నివాలి

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్**

హైదరాబాద్, డిసెంబర్ 6 (వాయిస్ టుడే): భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ తరపున ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సాంఘిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల పథం భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనలు నేటి భారత దేశానికి మరింత ప్రాసంగికమైపోయాయని జితేందర్ చెప్పారు. “ఎవరినీ వెనుకకు నెట్టని సమాజ నిర్మాణం అంబేద్కర్ గారి కల. ఆయన కలల భారతాన్ని ఆచరణలో పెట్టే దిశగా యువత ముందుకు రావాలి,” అని తెలిపారు. సేవాదళ్ కార్యకర్తలు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, సామాజిక సమానత్వం కోసం తీసుకోవాల్సిన కార్యక్రమాలను చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా సేవాదళ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు జితేందర్ తెలిపారు. కార్యక్రమంలో సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సేవాభావంతో ముందడుగు - గ్రామ అభివృద్ధే లక్ష్యం

**ప్రభుత్వ పథకాలు,వ్యక్తిగత కృషితో గ్రామ మార్పు**

పెద్దవంగర, డిసెంబర్ 07: బొమ్మకల్లు గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేసే యువ నేత కొడకంటి యాకయ్య గౌడ్ తన సేవా భావన, మంచి వ్యక్తిత్వం, గ్రామ అభివృద్ధిపట్ల ఉన్న నిబద్ధతతో స్థానికుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, సమస్యల పరిష్కారం, అన్నీ ఆయన ప్రధాన లక్ష్యాలు. కొడకంటి యాకయ్య మాట్లాడుతూ.. “మీ ఆశీస్సులు నా బలం. ఉంగరం గుర్తుకు మీ అమూల్య ఓటును అందించి నన్ను గెలిపిస్తే, గ్రామ అభివృద్ధికి సంబంధించిన ప్రతి పనిని పూర్తిస్థాయిలో పూర్తి చేస్తాను. ప్రజలకు ఎదురయ్యే ఏ సమస్య అయినా, నాకు సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తాను,” అని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ పథకాలతో పాటు, అవసరమైతే తన స్వంత వనరులను కూడా వినియోగిస్తానని వెల్లడించారు. విద్య, వైద్య, రోడ్లు, సీసీ రోడ్లు, కాలువలు వంటి మౌలిక సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని యాకయ్య స్పష్టం చేశారు. “బొమ్మకల్లు అభివృద్ధి నా లక్ష్యం. గ్రామ ప్రజల ఆశీస్సులు, మద్దతుతో సేవ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను,” అని ఆయన గ్రామస్తులను అభ్యర్థించారు.



## భీమన్న ఫార్మసీ ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లోని కోరుట్ల బస్టాండ్ లో నూతనంగా ఏర్పటు చేసిన భీమన్న మెడికల్ ఫార్మసీ ని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా యువత ఉద్యోగాల తో పాటు స్వయం ఉపాధి వైపు కూడా దృష్టి సారించాలని ఆయన సూచించారు.నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రె పార్టీ నాయకులు, స్థానిక నాయకులు,పాల్గొన్నారు...




## శాంతి, ప్రజా భద్రతలలో హెూం గార్డు అధికారుల పాత్ర కీలకం

**హెూంగార్డ్ అధికారుల పనితీరు ప్రశంసనీయం.**

**హెూంగార్డుల త్యాగాలు మరువలేనివని జిల్లా ఎస్పీ**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో శనివారం 63వ హెూంగార్డు రైసింగ్ డే వేడుకల సందర్భంగా హెూంగార్డ్ సిబ్బంది పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ పరేడ్ కి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ముఖ్య అతిథులుగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డుల పనితీరు ప్రశంసనీయమని, హెూంగార్డులు పోలీస్ శాఖలో అంతర్గత, భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. హెూమ్ గార్డ్స్ అధికారులు, సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, హెూమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన హెూంగార్డులకు ప్రశంస పత్రాలు, మెమెూంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, నాగేశ్వరరావు, రవి, ఆర్.ఐ లు మధుకర్, యాదగిరి, రమేష్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.




## రాజీ మార్గమే రాజ మార్గం

**ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.పుష్పలత**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: రాజీ మార్గమే రాజ మార్గమని, సమాజంలోని తల్లిదండ్రుల యొక్క కుటుంబ కలహాల వల్ల పిల్లల యొక్క మానసిక ఎదుగుదలకు ఆటంకం కాకుండా ఉండాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు బి.పుష్పలత అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో రాజన్న సిరిసిల్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి మాట్లాడుతూ.. కేసులు పరస్పర అంగీకారంతో పరిష్కారమవడం ద్వారా ప్రజలు దీర్ఘకాలిక న్యాయ ప్రక్రియల నుంచి విముక్తి పొందుతారని తెలిపారు. బార్ అసోసియేషన్ సభ్యులు లోక్ అదాలత్లో మరిన్ని కేసులను పరిష్కారానికి పంపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల/ఇన్చార్జి కార్యదర్శి పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ.అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06 : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను స్మరించుకుని, ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, ఆయన జీవితం, పోరాటాల గురించి ప్రసంగాలు.నినాదాలు: అంబేద్కర్ ఆశయాల సాధన, సమానత్వం, సామాజిక న్యాయం వంటి నినాదాలు. ఈ వేడుకల ద్వారా అంబేద్కర్ గారిని స్మరించుకోవడం, ఆయన అడుగుజాడల్లో నడవాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కొంపెల్లి విజయ్ కుమార్, వివేకానంద, రమేష్, శంకర్, మాధవ్, ఉపేందర్, వివిధ దళిత సంఘాల నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు అన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: వేములవాడ పట్టణ%శీ% లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు వేములవాడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్ కూరగాయల కొమరయ్య, బింగి మహేష్, పులి రాంబాబు, తోట రాజు వస్తాది కృష్ణ, అబ్దుల్ రజాక్, ముంజ ఉపేందర్, ముప్పిడి శ్రీధర్, నాగుల రాము, వలి, కోయల్ కార్ మస్తాన్, కొండా శేఖర్, బాబున్, అంబాటి చందు, మర్రిపల్లి రాజు, అమీల, తదితరులు ఉన్నారు.



## స్వేచ్ఛగా ఓటింగ్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం

**ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ తో కలిసి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందు, పోలింగ్ ముగిసిన తర్వాత నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీపీఓ షరీఫుద్దిన్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఎల్డీఎం మల్లికార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్**




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 6: జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చుంచుపల్లి రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు కొత్తగూడెం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు.ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు,సిబ్బంది కలిసి మొత్తం 100 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజన్ అధికారులంతా పాల్గొన్నారు.



## బీసీ బిడ్డ యాదగిరి పై దాడి చేసిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 6: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా బీసీ ల పట్ల చిత్త శుద్ధి ఉంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెంటనే మంత్రి పదవి కి భర్త రఫ్ చేయాలి.బీసీ బిడ్డ యాదగిరి యాదవ పై దాడి చేసిన సందీప్ రెడ్డి, అతని కి సహకరించి నా వారి పై కఠిన చర్యలు తీసుకుని పిడి యాక్ట్ నమోదు చేయాలి.బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. బీసీల కు 42 శాతం రిజర్వేషన్ల విషయం పై కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న మోసపూరిత వైకిరిని నిరసిస్తూ ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న అమరుడు సాయి ఈశ్వర చారి గారి కి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు.జిల్లా కన్వీనర్ పంతం రవి మాట్లాడుతూ సాయి ఈశ్వర చారి మరణానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో నున్న కాంగ్రెస్ పార్టీ లే కారణమని తెలంగాణ రాష్ట్రంలో 42% బిసి రిజర్వేషన్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసన గనే సాయి ఈశ్వర్ చారి అమరు దయ్యాడని, ఇప్పటికైనా ఈ విషయం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి బీసీలకు రిజర్వేషన్ల విషయంలో స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, జిల్లా నాయకులు, కార్యకర్తలు,డిమాండ్ చేశారు.




## నెహ్రూ పార్కు ను సందర్శించిన విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం రోజు క్షేత్ర పర్యటన లో భాగంగా నెహ్రూ పార్క్, పోలీస్ స్టేషన్, రైతు బజార్ లను సందర్శించారు. స్థానిక నెహ్రూ పార్కులో విద్యార్థులు పార్కులోని రకరకాల ఆట వస్తువులతో ఆడుతూ, ఆనందంగా గడిపారు. అలాగే పార్కులోని వివిధ రకాల మొక్కలను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆనందించడం జరిగింది. తరువాత పోలీస్ స్టేషను సందర్శించి పోలీస్ స్టేషన్లో రిసెప్షన్ కౌంటర్, రికార్డుగది, లాకప్ గదులను గురించి పోలీసు అధికారులను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు బజార్ సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాసాల హరిప్రసాద్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, రజిత, వేద ప్రకాష్ జోషి, ప్రవళిక, చందన, కరుణ పాల్గొన్నారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, జహీరాబాద్ ఇంఛార్జి డా: ఏ. చంద్రశేఖర్

ఝరాసంగం సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 06: జహీరాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ ఆయన ఆధ్వర్యంలో నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్య,ఆరోగ్యం,ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కండెం నర్సిములు గారు,మాజీ కౌన్సలర్ లు,యూత్ కాంగ్రెస్ నాయకు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వర్ధంతి

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం డిసెంబర్ 06: రాజ్యాంగాన్ని అంబేద్కర్ ముందు చూపుతో ఆలోచించి రాశారని అందువల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మాజీ సర్పంచ్ పెంటయ్య . అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా శనివారం ఝరాసంగం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..ఆయన ముందు చూపు, కృషి లేకపోతే ఈ రాష్టం, ఈ పదవులు ఉండేవి కాదన్నారు. చీకట్లో ఉన్న వారికి వెలుగు చూపిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. తాను సంపాదించిన జ్ఞానాన్ని దేశ ప్రజల కోసం, అట్టడుగు వర్గాల కోసం ఉపయోగించారని తెలిపారు. మహిళలకు కార్మికులకు దళిత గిరిజనులకు అన్ని వర్గాల్లో వెలుగు నింపాడని తెలిపారు.అందరం సమాన హక్కులు పొందుతున్నామంటే దానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమన్నారు. చదువు లేకుంటే జీవితం లేదని, వివక్ష పై పోరాటం చేయాలని అంబేద్కర్ చెప్పారని అన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంటయ్య. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గడ్డమీది లక్ష్మమ్మ. డిడిఎస్ నరసిములు. చంద్రప్ప. ఇస్రావుల్ హక్. సిహెచ్ దత్తు. సంగమేష్. రమేష్. నాగరాజ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నాడు ఐదు సంవత్సరాలు సర్పంచిగా.. నేడు సర్పంచ్ అభ్యర్థిగా అభివృద్ధిని చూసి గెలిపించండి

### మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ ...

### ప్రజా సంబంధాలు ప్రజలతో మమేకం సర్పంచ్‌గా గెలిపిస్తే నిత్యం అభివృద్ధి

హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో గత ఐదు సంవత్సరాలు సర్పంచిగా అనేక సేవా కార్యక్రమాలు అనేక అభివృద్ధి పనులు మరియు పందిళ్ళ గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకువచ్చిన మాజీ సర్పంచ్ తోడేటి రమేష్ మళ్లీ పందిళ్ల సర్పంచ్ బరిలో నిలిచాడు గత ఐదు సంవత్సరాలలో ఒకనాడు ఉన్న పందిళ్ళ గ్రామాన్ని నేడు అభివృద్ధి కూడిన పందిళ్ళ గ్రామంగా మార్చి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామపంచాయతీ ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకున్నాడు ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా అంటూ అన్నగా తమ్ముడిగా ప్రజల కష్టాల్లో ఎల్లవేళలా తోడుంటూ ఏ రాత్రి తలుపు కొట్టిన నేను మీ వాడిని మీ సేవకుడిని అంటూ అనునిత్యం ప్రజల కోసం పరితపించే పందిళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ ప్రస్తుత సర్పంచ్ అభ్యర్థి తోడేటి రమేష్ ను మరోసారి గెలిపించుకోవాలని ప్రజల్లో వస్తున్న ఆదరణ ఉత్సాహం చూస్తుంటే ఈసారి మళ్లీ తోడేటి రమేష్ గ్రామ సర్పంచ్ కావడం తథ్యమని గ్రామ ప్రజల్లో బలమైన మాటలు వినబడుతున్నాయి ప్రజల్లో ఒకడిగా ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే సమయం వరకు నిత్యం అన్ని సమయాల్లో గ్రామంలోని ప్రతి సమస్యను ప్రతి వ్యక్తి సమస్యను తన సమస్యగా చేసుకొని పరిష్కరిస్తూ ప్రజల బాగోగులు చూసే మంచి వ్యక్తి రమేష్ ను మరోసారి గెలిపించుకొని పందిళ్ళ గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామపంచాయతీగా నిలబెట్టుకుంటామని పందిళ్ళ గ్రామంలో మహిళలు పురుషులు వృద్ధుల యొక్క మాటల్లో బలంగా వినిపిస్తుంది ముఖ్యంగా వృద్ధులకు వికలాంగులకు పింఛన్ ఇప్పించడంలో అంతేకాకుండా గ్రామంలో స్మశాన వాటిక నిర్మాణం రోడ్డు నిర్మాణం పాఠశాల యొక్క స్థితిగతులు మార్చిన ఘనత మాజీ సర్పంచ్ రమేష్ కే దక్కుతుందని అంతేకాకుండా స్ట్రీట్ లైట్లు సిసి రోడ్లు చెరువులు కుంటల యొక్క అభివృద్ధి కార్యక్రమాలు ఇంతకుముందు ఐదు సంవత్సరాలలో పూర్తి కావడం జరిగిందని అంతేకాకుండా మహిళా సంఘానికి భవనం కూడా కట్టించిన ఘనత రమేష్ కే దక్కుతుందని మళ్లీ రెండో మహిళా సంఘ భవనం కట్టడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్తున్నాడని అంతేకాకుండా పందిళ్ళ గ్రామంలో ఏ సమస్య వచ్చినా తాను ముందుంటాడు కాబట్టి అతనికి ఓటు వేస్తామని మళ్లీ భారీ మెజార్టీతో పందిళ్ళ గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తామని ప్రజలు బలంగా చెబుతున్నారు





## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలించిన అదనపు కలెక్టర్

### కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులో తనిఖీ

రాజన్న సిరిసిల్ల జిల్లా: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి ఫేజ్ లో ఎన్నికలు నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాల్లో కల్పించిన వసతులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ శనివారం పరిశీలించారు. రుద్రంగి లోని హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వసతులు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పై ఆరా తీశారు. పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. రుద్రంగి ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి నేరుగా చందుర్తి మండలం మల్యాలలోని హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వసతులు పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతుండగా, నాణ్యత, మెనూను తనిఖీ చేశారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలోని మహాలక్ష్మీ రైస్ మిల్లులో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లుకు వచ్చిన లారీలు, ధాన్యం నిల్వలు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే లారీలను ఎప్పటికప్పుడు దించుకోవాలని, ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో రుద్రంగి తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, చందుర్తి ఎంపీఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### భారత రాజ్యాంగం రూపంలో అంబేద్కర్ బ్రతికే ఉన్నారు

రాజన్న సిరిసిల్ల జిల్లాబీడిసెంబర్ 06 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్బంగా ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భౌతికంగా మరణించి 69 సంవత్సరాలు అవుతున్నప్పటికీ భారత రాజ్యాంగం ద్వారా జీవించే ఉన్నాడని, దేశ ప్రజలకు సమానమైన హక్కులు కల్పించడం కోసం తన కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి సమాజం అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని మహనీయుల ఆశయ సాధనకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక రమేష్, పిట్ల సతీష్, గుడిసె మనోజ్ కుమార్, జింక శ్రీధర్, సుంకపాక వినయ్, మల్లారం హరీష్, నేదూరి రాజు, నేదురి శ్రీకాంత్, నాగేష్, రాము పాల్గొన్నారు.

## 43వ డివిజన్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 06: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ, వర్ధంతి సందర్భంగా 43వ డివిజన్ తిమ్మాపురం లో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఇల్లందుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమనికి రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు విద్యపాక ఎల్లయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత కాలంలో ఎన్నో అవమానాలను తట్టుకుని భారత ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాలను అందించాలని దృఢ నిశ్చయంతో భారత రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టి ప్రతి పౌరుడు దేశంలో సమానత్వంగా సమాన అవకాశాలు పొంది ప్రజలందరూ తమ హక్కులను తెలుసుకొని అభివృద్ధిలోకి రావాలని ఎన్నో అటుపోట్లని ఎదుర్కొని రాజ్యాంగ నిర్మాణాన్ని చేపట్టారు. కాబట్టి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు ముందుండి నడవాలని రాజ్యాంగాన్ని కాపాడుకొని అంబేద్కర్ కు ఘనమైన నివాళిని అర్పించాలని పేర్కొన్నారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు ఇల్లందుల రవి, అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజర్ కొమ్ము భాస్కర్, ఇనుగాల సునీల్, స్థానిక ఆటో యూనియన్ అధ్యక్షులు జోగు శ్రీనివాస్ 43వ డివిజన్ జి డబ్ల్యూ ఎం సి జవాన్ ప్రశాంత్ స్థానిక జి డబ్ల్యూ ఎం సి సిబ్బంది మరియు అంబేద్కర్ సంఘం నాయకులు, పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 06: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, చొప్పదండి ప్రకాష్, ఆకునూరి బాలరాజు, రాగుల రాములు, సుర దేవరాజు, కత్తెర దేవదాస్, పిట్టల దేవరాజు, రాగుల జగన్, బుర యాదగిరి, జిందం శీను, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఝరాసంగం ఎంఈఓ శ్రీనివాస్

ఝరాసంగం డిసెంబర్ 06 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఝరాసంగం ఎంర్ సి. కేంద్రంలో ప్రత్యేక వివిధ రకాల ఆటపోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తూ వారి ప్రతిభను అభినందించారు. జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఎండి రిహాన్‌ను ప్రత్యేకంగా సన్మానించడం ఈ కార్యక్రమంలో ఝరాసంగం ఎంఈఓ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. విటల్, అంగన్వాడీ టీచర్లు నాగమణి, సంతోష్ కుమార్, బి. శివ, అలాగే స్పెషల్ టీచర్లు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం, 7 డిసెంబరు 2025

# నిమ్నవర్గాలకు హక్కులు కల్పించిన గోప్ప మహానుభావులు డా. బి.ఆర్. అంబేద్కర్

### రాజ్యాంగ హక్కులు అందిరికీ ఇవ్వాలనే ఆయన ఆశయం - నిమ్న వర్గాలకు ఒక్క వరం

హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 7 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "వర్ధంతి" సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, బీజేపీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఆయన ఈ దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ నిమ్న వర్గాల ఆశాజ్యోతి డా. అంబేద్కర్ అని ఆయన లేనిదే నిమ్న జాతుల అభివృద్ధి, హక్కులు, సమాజంలో అంటరాని వారికి సమాన హక్కులు లేకపోవునని అన్నారు. ఈ సమాజంలో అందరూ సమానులేనని, అందరికి సమాన హక్కులు ఉండాలనే ఆయన ఆశయానికి భంగం కలిగించే విధంగా కొందరు కుహనా వాదులు ఇంకా దళితులను కించపరిచే విధంగా వారి పనులు, మాటలు ఉంటున్నాయని, అలాంటి వారిని సమాజం సహించబోదని హెచ్చరించారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ విశేష కృషి చేసి, ఈ దేశానికి గోప్ప రాజ్యాంగాన్ని అందించి, నిమ్న జాతులకు విముక్తి కల్పించారని కోనియాడారు. భారత



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మించిన స్థలాన్ని పంచతీర్థ్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి చేసి, అంబేద్కర్ గోప్పతన్నాని, చరిత్రను అందరికి తెలియజేసి, గర్వంగా, గోప్పగా స్మరిస్తూ, ఆయన ఆశయ సాధనలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యమై ముందు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి,హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, ఆశాడపు శ్రీనివాస్, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ నాయకులు బోనగిరి రాజేష్, రవి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నాడు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుడుగా నేడు ప్రజల తలరాత మార్చే సర్పంచి అభ్యర్థిగా

### అంతక పేట గ్రామ సర్పంచ్ బరిలో విద్యావంతుడు జంగంపల్లి శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 7 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం అంతకపేట గ్రామ సర్పంచ్ గా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే బీజేపీపార్టీ బలపరచిన అభ్యర్థి జంగపల్లి శ్రీనివాస్ బరిలో నిలిచారు. .ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అంతకపేట గ్రామాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకువచ్చి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రతి వీధిలో సిసి రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీల ద్వారా ఉపాధి హామీ కల్పిస్తారని హామీ ఇచ్చారు.ప్రజలు ఆలోచించాలని కోరారు. అధికార పక్షం ప్రతిపక్షం తేడా లేకుండా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవా చేస్తానని సర్పంచ్ గా అవకాశాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో కోతుల బెడదా లేకుండా చేస్తానని మరియు ప్రతి వార్డులో సిసి రోడ్లు నిర్మింస్థానని హామీ ఇచ్చారు. రెండు సంవత్సరాలుగా గ్రామంలో సర్పంచ్ లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని నీతివంతమైన అభివృద్ధి ధ్యేయంగా గ్రామాన్ని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. గ్రామంలోని పదవ తరగతి ఇంటర్ విద్యార్థులకు ఉత్తమ మైన కళాశాలాల్లో సీట్లు ఇప్పించేలా కృషి చేస్తారని విద్యార్థులకు హామీ ఇచ్చారు.ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా గ్రామప్రజలు ఓటు సద్వినియోగం చేసుకొని తనను గెలిపించాలని అభ్యర్థించారు.



## సుల్తానాబాద్‌లో నూతన అదనపు కోర్టు ప్రారంభం

### నూతన కోర్టులతో కక్షిదారులకు సౌలభ్యం

### హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అలిశెట్టి

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-06 వాయిస్ టుడే: కక్షిదారుల సౌలభ్యం కోసమే నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తద్వారా సత్వర న్యాయం అందుతుందని హైకోర్టు న్యాయమూర్తి, పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి లక్ష్మినారాయణ అలిశెట్టి అన్నారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో నూతనంగా మంజూరైన అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ను బుధవారం హైకోర్టు న్యాయమూర్తులు లక్ష్మీనారాయణ అలిశెట్టి, పుల్ల కార్తీక్, జే, శ్రీనివాస రావు లు ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు మాట్లాడుతూ కోర్టుల్లో దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు నూతన కోర్టులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా నూతన కోర్టులకు జడ్జిలను నియామకం చేస్తున్నట్లు తెలిపారు. కక్షిదారులకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కల్పించేలా న్యాయవాదులు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో విశాలమైన స్థలం ఉందని సబ్ కోర్టు, జిల్లా కోర్టును సుల్తానాబాద్ లో ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి హైకోర్టు న్యాయమూర్తులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యాయమూర్తులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా జడ్జి టీ.శ్రీనివాస రావు, జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్, జిల్లా లోని పలు కోర్టుల న్యాయమూర్తులు, రామగుండం సీపీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, ఏపీపీ శ్యాం ప్రసాద్ రరావు, ఎజిపి దూడం ఆంజనేయులు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, న్యాయవాదులు దివాకర్ రావు , మాధూరి ఆంజనేయులు, బాలకిషన్ ప్రసాద్, శ్రీనివాసరావు, పడాల శ్రీరాములు, అకారపు సరోత్తం రెడ్డి, వొడ్నాల రవీందర్, ఆవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్ లతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు..



## దుబ్బపల్లి చెక్‌పోస్ట్, పోలింగ్ కేంద్రాల పరిశీలన

### ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించిన కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-06 వాయిస్ టుడే: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో ఎన్నికలే నిర్వహణ లక్ష్యంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల లలో భాగంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుబ్బపల్లి వద్ద వాహన తనిఖీలు చేపడుతున్న స్టాటిక్ సర్వేలేయన్స్ చెక్ పోస్ట్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సందర్శించారు. వాహన తనిఖీల వివరాల రిజిస్టర్ ను సీపీ తనిఖీ చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను అక్రమ రవాణాకు ప్రయత్నించే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి,అట్టి వాహనాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సిబ్బంది వాహనాలను తనిఖీ సమయంలో తగిన జాగ్రత్త లు రేడియయం జాకెట్స్ వేసుకోవాలని, లైట్స్ అందుబాటులో ఉంచుకోవాలని స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, ఎప్పుడు అప్రమత్తం గా ఉండాలని సూచించారు. పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని చెక్ పోస్ట్ ల్ వద్ద నిత్యం వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, సీపీ తెలిపారు.అనంతరం గర్రెపల్లి గ్రామం మేజర్ గ్రామ పంచాయతీ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి ముందస్తు సమాచారాల్ని సేకరించి ఏలాంటి సంఘటనలు ప్రచారం సమయంలో, పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు లు అమలు చేయాలనీ, ఏ సమాచారం వచ్చినా, వెంటనే స్పందన తప్పనిసరి అని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులపై, ట్రబుల్ మాంగర్స్ పై ఇరవై నాలుగు గంటలు పర్యవేక్షణ ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానా బాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ ఐ చంద్రకుమార్, అశోక్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

రామకృష్ణాపూర్ డిసెంబర్ 6 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ కాంగ్రెస్ శ్రేణులు శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, అనంతరం రామకృష్ణాపూర్ సిహెచ్ పి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు అపురూపమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం కళ, నాయకులు గాండ్ల సమ్మయ్య, శ్యామ్ గౌడ్, కనకరాజు, యాకుబ్ అలీ, నక్క శ్రీను, సంఘ రవి, రామన్న, రామకృష్ణ, మల్లేష్, కనకయ్య, సరేష్, వెంకటేష్, మహిళా నాయకురాళ్లు పుష్ప, దీప, శారద, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ మహాపరినిర్వాణ దినం

రామకృష్ణాపూర్ డిసెంబర్ 6 (వాయిస్ టుడే): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని (మహాపరినిర్వాణ దినం) మందమర్రి ఏరియా సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రెసిడెంట్ కళ్లేపల్లి హరి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా ఎస్సీ లైసన్ ఆఫీసర్ చంద్రమౌళి, అసోసియేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ దామెర ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ సి.హెచ్.పి సమీపంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ మహాపరినిర్వాణ దినం కేవలం వర్ధంతి మాత్రమే కాకుండా, ఆయన చూపిన సమానత్వ%-%మానవత్వ మార్గాన్ని స్మరించుకునే రోజు అని అన్నారు. కులవివక్ష, అసమానతలపై అంబేద్కర్ చేసిన పోరాటం బలహీన వర్గాలకు ధైర్యాన్నిచ్చిందని పేర్కొన్నారు.



## గన్నవరంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

కృష్ణా జిల్లా, గన్నవరం: గన్నవరం లోని దళితవడలో వైయస్సార్ సిపి నాయకులు నిడమర్తి రామారావు ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబెద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.వి.ఆర్.నీలం బాలు.కలపాల డేవిడ్,నిడమర్తి రామారావు, వైయస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సినిమా షూటింగ్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 6: పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా షూటింగ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, క్లాప్ కొట్టి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి కోమటిరెడ్డి కి ఎంపీ ఆర్ఆర్ఆర్ తో కలిసి టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు హెలిపాడ్ వద్ద ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని, హీరో పునీత్ శివరాజ్ కుమార్ దంపతులు, నిర్మాత నల్లూరి సురేష్ రెడ్డి, దర్శకుడు పరమేష్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### రాజ్యాంగ స్ఫూర్తితోనే సంక్షేమ పాలన

### ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

### ఘన నివాళులర్పించిన సాగర్,మిర్యాలగూడ ఎమ్మెల్యేలు

నాగార్జునసాగర్ డిసెంబర్ 6 వాయిస్ టుడే ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా నాగార్జునసాగర్ నందికొండ పట్టణం హిల్ కాలని బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం వర్ధంతి నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్జునసాగర్ ఎమ్మెల్యే,జయవీర్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి సమానత్వానికి అంబేద్కర్ చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. అంబేద్కర్ కలలు కన్న సమాజ స్థాపన కోసం దళితులు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.బడుగు బలహీన వర్గాల వారికి పూర్తి స్థాయిలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు వారికి విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో న్యాయం జరిగేలా ఎమ్మెల్యేగా ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఆ తరువాత మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని,సమానత్వ సిద్ధాంతాన్ని మనకు అంబేద్కర్ అందించారు.ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే నేడు మన దేశంలో అన్ని వర్గాల వారికి సమాన హక్కులు, రిజర్వేషన్లు దక్కుతున్నాయి అని కొనియాడారు,అంబేద్కర్ ఆశయాలైన సామాజిక న్యాయం,అట్టడుగు వర్గాల సంక్షేమం తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి,ప్రసాద్, ఉంగరాల శ్రీను,మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,రంగారెడ్డి,పట్టణ ఓబీసీ నాయకులు జంగన్న,ఆదాసు విక్రమ్,సాగర్ బాబు,బాలాజీ నాయక్,రవి,పార్టీ సోషల్ మీడియా,భాను,కాశీం,స్థానిక ప్రజాప్రతినిధులు,దళిత సంఘాల నాయకులు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.